నేడు, రేపు ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్


వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ సెకండియర్ విద్యార్థులకు రెండు రోజుల పాటు ప్లేస్మెంట్ డ్రైవ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ వివరాలను వీసీ ఆచార్య కె.పద్మరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ, జీవీకే బయోసైన్సెస్ ఆర్గన్ లైఫ్ సైన్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌కి ఉభయ గోదావరి జిల్లాల్లో ఎంఎస్సీ ఆర్గానిక్ సెకండియర్ విద్యార్థులు అర్హులన్నారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి టెక్నికల్ అండ్ హెచ్ఆర్ రౌండ్స్ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన వారు నెలకు రూ.27 వేల వేతనంపై హైదరాబాద్‌లోని జీవీకే బయోసైన్సెస్ ఆర్గన్ లైఫ్ సైన్స్ సంస్థలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ లేదా ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డిని సంప్రదించాలన్నారు.

నేడు జక్కంపూడి ఎన్నికల సమరానికి సన్నద్ధం

మధురపూడి: కోరుకొండలోని లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో బుధవారం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు. స్థానిక హరేరామ కల్యాణ మండపంలో రాజానగరం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల కమిటీలతో సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ నెల 7న నియోజకవర్గంలో నిర్వహించనున్న బీసీ సాధికార బస్సుయాత్రలో డివిజన్ స్థాయి నాయకులతో సమావేశమవుతారు.

నూతన సారథుల నియామకం

- ఏడు నియోజకవర్గాలకు కొత్త కో ఆర్డినేటర్లు
- ఏడింటిలో బీసీలకు 3.. కాపు సామాజికవర్గానికి 3.. ఎస్సీలకు 1

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పలు నియోజకవర్గాలకు వైఎస్సార్ సీపీ నూతన సమన్వయకర్తలను నియమించింది. ఇందులో బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం రాత్రి ప్రకటించిన జాబితాలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి ఏడుగురు సమన్వయకర్తలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ప్రకటించిన ఏడుగురు సమన్వయకర్తల్లో ముగ్గురు బీసీలు, ఒకరు ఎస్సీ, మరో ముగ్గురు కాపు సామాజికవర్గ నేతలు ఉండటం విశేషం.

ఉమ్మడి జిల్లాలో బీసీల నుంచి బలమైన శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి ఇద్దరికి, గౌడ సామాజిక వర్గం నుంచి ఒకరిని సమన్వయకర్తలుగా నియమించారు. గతంలో ఉమ్మడి జిల్లా నుంచి ఒకే ఒక్క నియోజకవర్గాన్ని శెట్టిబలిజలకు కేటాయిస్తూ వస్తున్నారు. అందుకు పూర్తి భిన్నంగా తొలిసారిగా శెట్టిబలిజలకు రెండు, గౌడ సామాజికవర్గానికి ఒకటి కలిపి మొత్తం మూడు నియోజకవర్గాలకు బీసీలను సమన్వయకర్తలుగా నియమించడం విశేషమని నేతలు విశ్లేషిస్తున్నారు.

- వాగ్ధాటి, అందరితో సమన్వయం చేసుకోగలిగే రాజకీయ చతురత కలిగిన మంత్రిగా పేరొందిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకు రాజమహేంద్రవరం రూరల్ కేటాయించారు. జెడ్పీటీసీ సభ్యుడిగా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మంత్రిగా విశేష రాజకీయ అనుభవం కలిగిన వేణును రాజమహేంద్రవరం రూరల్‌కు కేటాయించడం విశేషంగా చెప్పుకుంటున్నారు.
- రాజమహేంద్రవరం యువ ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ను రాజమహేంద్రవరం సిటీకి సమన్వయకర్తగా నియమించారు. రాజకీయ అరంగేట్రంతోనే నిత్యం ప్రజల్లో ఉంటున్న భరత్‌ను ఎంపిక చేశారంటున్నారు. రాజమహేంద్రవరం ఎంపీ స్థానాన్ని తొలిసారి బీసీలకు కేటాయించిన వైఎస్సార్ సీపీ ఇప్పుడు.. రాజకీయ చరిత్రలో మరే పార్టీ చేయని విధంగా ఉమ్మడి 'తూర్పు'లో తొలిసారిగా గౌడ సామాజికవర్గానికి చెందిన భరత్‌ను సిటీ అసెంబ్లీ స్థానానికి సమన్వయకర్తగా నియమించింది.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ సమన్వయకర్తగా శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ కుమారుడు సూర్యప్రకాష్‌ను నియమించారు. ఉమ్మడి జిల్లాలో శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం కల్పించిన తొలి పార్టీ వైఎస్సార్ సీపీనే కావడం గమనార్హం. ఇప్పుడు అదే సామాజికవర్గం నుంచి యువకుడు, విద్యావంతుడైన సూర్యప్రకాష్‌ను సమన్వయకర్తగా నియమించారు. ఇలా ఉమ్మడి జిల్లాలో మూడు నియోజకవర్గాలకు బీసీలను సమన్వయకర్తలుగా నియమించారు. ఇదివరకు ఏ రాజకీయ పార్టీ ఉమ్మడి జిల్లాలో బీసీలకు ఇంతటి ప్రాధాన్యం కల్పించ లేదని విశ్లేషకులు అంటున్నారు.
- కోనసీమలో ఎస్సీలకు రిజర్వు చేసిన పి.గన్నవరం నియోజకవర్గానికి విప్పర్తి వేణుగోపాలరావును సమన్వయకర్తగా నియమించారు. నీటిపారుదల శాఖలో ఎస్ఈగా రిటైరైన ఆయన విద్యావంతుడు. సౌమ్యుడిగా పేరుంది. దీంతో ఆయనను నాడు జెడ్పీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆ ప్రాతిపదికనే ఇప్పుడు పి.గన్నవరం సమన్వయకర్తగా వేణుగోపాలరావును పార్టీ అధిష్టానం నియమించింది.
- కాకినాడ జిల్లా మెట్ట ప్రాంతంలో మూడు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. గతంలో ఎమ్మెల్యే, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రిగా, కాకినాడ ఎంపీగా పని చేసిన తోట నరసింహాన్ని జగ్గంపేట నియోజకవర్గ సమన్వకర్తగా నియమించారు. నాడు వైఎస్ కేబినెట్‌లో కూడా నరసింహం మంత్రిగా పని చేశారు.
- పిఠాపురం నియోజకవర్గానికి కాకినాడ ఎంపీ వంగా గీతను సమన్వయకర్తగా నియమించారు. జెడ్పీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు, ఎమ్మెల్యేగా పని చేసి ప్రస్తుతం ఎంపీగా ఉన్న గీతకు దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. అందరితో కలుపుగోలుగా ఉంటారు.
- ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావును నియమించారు. ఆయన గతంలో ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్, ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా పని చేశారు.


మార్గాని భరత్‌రామ్, రాజమహేంద్రవరం సిటీ



చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమహేంద్రవరం రూరల్


విప్పర్తి వేణుగోపాల్, పి.గన్నవరం


పిల్లి సూర్యప్రకాష్, రామచంద్రపురం


వంగా గీత, పిఠాపురం


తోట నరసింహం, జగ్గంపేట



వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు

వివేకానంద పురస్కారాలకు నలుగురి ఎంపిక

అనపర్తి: స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులను ప్రతిష్టాత్మక స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనపర్తి శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఏటా అందించే స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం–2024కు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు, రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు, సంఘ సేవకుడు డాక్టర్ గోలి వెంకట రామారావు, హైకోర్టు సీనియర్ న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి, స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డ్–2024కు స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ యిమ్మణ్ణి దీపా వెంకట్‌ను ఎంపిక చేశామన్నారు. దుప్పలపూడిలోని ఆర్‌వీఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 24న సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్‌ల చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25 వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి సత్కరిస్తామన్నారు.


నల్లమిల్లి శివారెడ్డి


డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు


డాక్టర్ గోలి రామారావు


యిమ్మణ్ణి దీపా వెంకట్

దారి కాచిన మృత్యువు

- కారును ఢీకొన్న మరో కారు
- ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి
- ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

దేవరపల్లి: గుండుగొలను – కొవ్వూరు జాతీయ రహదారి (316డి)పై దేవరపల్లి మండలం బందపురం వద్ద మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. వివరాలు ఇలా.. కృష్ణాజిల్లా నందిగామ జానకి రామయ్య కాలనీకి చెందిన వేల్పూరు విజయ మోహన్, సజని గ్రేస్, కుమార్తె అమితాశ్రీ, కుమారుడు రోవిన్ జేదిద్యతో కలిసి కారులో మంగళవారం ఉదయం ఇంటి వద్ద నుంచి విశాఖపట్నం బయలు దేరారు. వీరి కారు దేవరపల్లి మండలం బందపురం వద్ద హైవేపై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ముందు టైర్ పంక్చర్ కావడంతో డివైడర్‌ను దాటి కుడి వైపు రోడ్డులో సుమారు 200 మీటర్లు దూసుకుపోయింది. ఆ సమయంలో విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళుతున్న మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ వెళుతున్న కారులోని ఇండిగ సుభాష్ గౌడ్, భార్య దివ్య ప్రియ (25), తల్లి రమాదేవి, కుమార్తె గనిష్క (18 నెలలు), బంధువు ఈడిగ మల్లికార్జున్, స్వప్న, మేనల్లుడు వికాష్ సాయి తీవ్రంగా గాయపడ్డారు. అలాగే విశాఖపట్నం వెళుతున్న కారులోని వేల్పూరు విజయ మోహన్, సజని గ్రేస్, అమితాశ్రీ, రోవిన్ జేదిద్యకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులందరినీ దేవరపల్లి, కొవ్వూరులో ఆసుపత్రులకు 108, హైవే అంబులెన్స్‌లలో తరలించారు.


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కార్లు, ఘటనా స్థలం వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చికిత్స పొందుతూ ముగ్గురి మృతి

దేవరపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి గనిష్క మృతి చెందగా, రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతూ దివ్య ప్రియ, రమాదేవి మృతి చెందారు. బాలిక మృతదేహాన్ని పోలీసులు కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుభాష్ గౌడ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కొత్త ఏడాది వేడుకల కోసం కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్టణం అత్తవారింటికి వెళ్లి వస్తుండగా కారు రూపంలో మృత్యువు వెంటాడింది.

తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు

గౌరీపట్నంలో జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమానికి హాజరై అటువైపు వస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రమాదాన్ని చూసి చలించిపోయారు. ప్రమాద స్థలం వద్ద ఆగి సహాయక చర్యలు చేపట్టారు. 108, హైవే అంబులెన్స్‌లకు సమాచారం అందించారు. హైవేపై వెళుతున్న ప్రయాణికులు, చుట్టుపక్కల పొలాల్లో పని చేస్తున్న కూలీల సహకారంతో క్షతగాత్రులను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి, గౌరీపట్నంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే జక్కంపూడి అభినందన


వీరవెంకట దుర్గారాధ


బోలా శ్యామ్

సీతానగరం: జాతీయ పోటీలకు సీతానగరం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన పోటీల్లో సీతానగరం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థి ఓసిరెడ్డి వీరవెంకట దుర్గారాధ 600 మీటర్ల పరుగులో, బోలా శ్యామ్ 60 మీటర్ల పరుగులో ప్రతిభ కనబరిచి, అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వారిని అభినందించారు. జాతీయ పోటీల్లో గెలుపొంది, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.

7న సామాజిక సాధికార యాత్ర

మధురపూడి: ఈ నెల 7న మధ్యాహ్నం 3 గంటలకు కోరుకొండ మండలం బూరుగుపూడి జంక్షన్‌లో సామాజిక సాధికార యాత్ర జరుగుతుందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రజాహితమే సీఎం జగన్ అభిమతం


రామవరంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు

అనపర్తి: ప్రజాహితమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్ సామాజిక పింఛను పెంపుదల చేశారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సామాజిక భద్రతా పెన్షన్ల పెంపుపై మంగళవారం మండలంలోని రామవరం, అనపర్తి, కుతుకులూరు, పులుగుర్త గ్రామాల పరిధిలో పెన్షన్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుల, మత, పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతీ నెల 1వ తేదీన వలంటీర్లు ఇంటి తలుపు తట్టి మరీ పింఛన్లు ఇస్తున్నారన్నారు. అనంతరం పెన్షన్ లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ అంనూరి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు పులగం బుల్లిరెడ్డి, కర్రి దాసు, ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట: గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని నేతగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వడిశలేరు, రంగంపేట, పెదరాయవరం, చంద్రేడు గ్రామాల్లో వైఎస్సార్ పింఛను కానుక పెంపుపై పింఛన్ లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మంచి చేయాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్న జగన్‌కు ఎప్పుడూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు, సర్పంచ్‌లు కొల్లాటి శ్యామలావతి, బరగటి సుజాత, జాస్తి వెంకట పద్మావతి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

వర్జీనియా 14 వేల హెక్టార్లలో నష్టం

సీతానగరం: రాష్ట్రవ్యాప్తంగా 14 వేల హెక్టార్లలో వర్జీనియా పొగాకు పంట దెబ్బతిందని గుంటూరు టుబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ తెలిపారు. మంగళవారం రఘుదేవపురంలో ఆర్ఎం ఎం.ఆదిశేషయ్య, దేవరపల్లి టుబాకో బోర్డు ఆక్షన్ సూపరింటెండెంట్ జీఎల్‌కే ప్రసాద్, రైతులతో కలిసి యశ్వంత్‌కుమార్ మిచాంగ్ తుపానుకు నష్టపోయిన పొలాల్లో తిరిగి నాట్లు వేసిన పంటలను పరిశీలించారు. వర్జీనియా పొగాకు పంటలు మిచాంగ్ తుపానుతో పాడైపోయాయని, అధిక ధరకు నారు కొనుగోలు చేసి తిరిగి నాట్లు వేస్తున్నామని రైతులు ఆయనకు వివరించారు. ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రఘుదేవపురం వినాయకుని ఆలయం వద్ద రైతుల సమావేశంలో యశ్వంత్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టుబాకో బోర్డు కేవలం రైతుల అవసరాలను గుర్తించి, వారికి అనుకూలంగా ప్రభుత్వంతో చర్చించి పనులు చేయించడం మినహా హామీలిచ్చే పరిస్థితి లేదన్నారు. పంటకు కలిగిన నష్టం, పాడైన విధానం అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి, దేవరపల్లి టుబాకో బోర్డు ఆక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ హరేరామ్, టుబాకో బోర్డు సభ్యులు కాట్రగడ్డ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే ఆరోగ్యశ్రీ పథకం పటిష్టం

మధురపూడి: రాష్ట్ర ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టం చేశారని వైఎస్సార్ సీపీ మండల కో–కన్వీనర్ గణేశుల పోసయ్య అన్నారు. మంగళవారం కోరుకొండ మండలం మధురపూడి సచివాలయం వద్ద ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోసయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటయ్యాయని తెలిపారు. గ్రామానికి 785 ఆరోగ్యశ్రీ కార్డులు రాగా, కొన్నింటిని పంపిణీ చేసినట్టు చెప్పారు. పార్టీ నాయకులు ఇందుగమెల్లి సత్యనారాయణ, బత్తిన త్రిమూర్తులు, మోరంపూడి రమేష్ పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

పెదపూడి: అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీ కేతా తులసి తెలిపారు. మంగళవారం జి.మామిడాడ సచివాలయం–2 వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. అనంతరం ఎంపీపీ తులసి నూతన హెల్త్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లంక మున్ని, ఎంపీడీఓ సాయిబాబు, ఈఓపీఆర్డీ ఎంసత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి వెంకటపద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి అశ్రుతాంజలి



మరణం:
24-12-2023

కీ॥శే॥ తేతల ఆదిరెడ్డి (మేస్త్రి ఆదిరెడ్డి)
కుతుకులూరు, అనపర్తి మండలం

మంచి మనిషి, నిగర్వి, అందరికి ఆదర్శప్రాయులు, అందరిపట్ల ప్రేమానురాగాలు చూపిన
మానవతా మూర్తి శ్రీ **తేతల ఆదిరెడ్డి (మేస్త్రి ఆదిరెడ్డి)** గారి
అకాల మరణానికి చింతిస్తూ...
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

భార్య : శ్రీమతి **సీత**

కుమారుడు : **తేతల వీరవెంకట సత్యనారాయణరెడ్డి** - శ్రీమతి **లక్ష్మీశ్రీదేవి**
తేతల వెంకటరామారెడ్డి (రామయ్య) - శ్రీమతి **మమత**
తేతల సత్యనారాయణరెడ్డి (జాజి) - శ్రీమతి **నాగలక్ష్మి**

మనుమలు : **ఆదిత్య రెడ్డి, సాయిశ్రీరామ్ రెడ్డి, శ్రీ ఆకర్ష కార్తికేయరెడ్డి**
మనుమరాలు : **సాన్వీరెడ్డి**

డా॥ సత్తి సూర్యనారాయణరెడ్డి M.S., ఎమ్మెల్యే, అనపర్తి	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి Ex.ఎమ్మెల్యే, అనపర్తి	మార్గాని భరత్‌రామ్ ఎంపి, రాజమండ్రి	జక్కంపూడి గణేష్ రాజమండ్రి	తంగెళ్ళ ఉదయ్‌శ్రీనివాస్ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, పిఠాపురం	సూర్యదేవర నాగవంశీ సినీ నిర్మాత, సితార ఎంటర్‌ప్రైజెస్	మేడపాటి షర్మిళారెడ్డి రుడా మాజీ ఛైర్మన్, రాజమండ్రి

కర్రి సంజీవ్‌రెడ్డి విజయలక్ష్మి సినిమాస్ కుతుకులూరు	కర్రి విజయచంద్రశేఖర్‌రెడ్డి కుతుకులూరు	కర్రి రామ్‌గోపాల్‌రెడ్డి జాయింట్ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్	కర్రి చిన్నారెడ్డి (KCR) కుతుకులూరు	NDR రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి యువజన విభాగపు కార్యదర్శి, కుతుకులూరు	పులగం బుల్లిరెడ్డి అనపర్తి మండల వైస్ ఎంపిపి, కుతుకులూరు
గరగ సోమన్న సోమేశ్వరం	పడాల హరిసాయికృష్ణారెడ్డి బ్రదర్స్ గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్, కుతుకులూరు	పులగం రామకృష్ణారెడ్డి (రాంబాబు) కుతుకులూరు	కొవ్వూరి సత్యనారాయణరెడ్డి (పెద్దోడు) వైఎస్ఆర్‌సిపి గ్రామశాఖ అధ్యక్షులు	సబ్బెళ్ళ నాగిరెడ్డి ఉపసర్పంచ్, కుతుకులూరు	గొల్లు హేమతులసి సురేష్ సర్పంచ్, కుతుకులూరు
ఆరీఫ్ (NDR) సర్పంచ్, సోమేశ్వరం	గరగ శ్రీనివాసరావు సోమేశ్వరం	సత్తి దొరయ్యరెడ్డి ఎంపిటిసి-2, కుతుకులూరు	నల్లమిల్లి సుబ్బారెడ్డి పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కుతుకులూరు	సబ్బెళ్ళ సత్తిరెడ్డి [S.S] పెదపర్తి	పడాల శ్రీనివాసరెడ్డి రాజమండ్రి
పడాల కృష్ణారెడ్డి పల్లపు వీధి, కుతుకులూరు	P.V.V.S.N.రెడ్డి (Y.R) అనపాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, కుతుకులూరు	కొవ్వూరి సుధాకరరెడ్డి (K.V.R.బ్రదర్స్) అనపర్తి మండల వైఎస్ఆర్‌సిపి వాణిజ్య విభాగపు అధ్యక్షులు, కుతుకులూరు	కొవ్వూరి వీర్రెడ్డి బలభద్రపురం	పడాల దుర్గారెడ్డి విజయలక్ష్మి సినిమాస్, కుతుకులూరు	పడాల శ్రీనివాసరెడ్డి మాజీ ఉపసర్పంచ్, కుతుకులూరు మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్
గరగ వెంకటేశ్వరరావు దేవస్థానం ఛైర్మన్, సోమేశ్వరం	ద్వారంపూడి త్రినాధరెడ్డి బజి మాష్టారు, కుతుకులూరు	మేడపాటి సుబ్బిరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	తాడి సత్తిరెడ్డి దేవస్థానం ఛైర్మన్, కుతుకులూరు	పులగం వెంకటరెడ్డి (వేణు) కుతుకులూరు	పడాల సత్యనారాయణరెడ్డి మాజీ ఎంపిటిసి, కుతుకులూరు
నల్లమిల్లి హరినారాయణరెడ్డి కుతుకులూరు	తాడి వెంకటరెడ్డి (తాడి) కుతుకులూరు	మల్లిడి సతీష్‌రెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	గొలుగూరి సోమశేఖర్‌రెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	సత్తి విక్రమ్‌కుమార్‌రెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	కొవ్వూరి హనుమంతరెడ్డి రామలింగేశ్వర రైస్‌మిల్, కుతుకులూరు
కర్రి విశాఖరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి (STD) కుతుకులూరు	చక్కా శ్రీనివాస్ కుతుకులూరు	చిర్ల శైలజ వీరవెంకటరెడ్డి (రమణ) 1వ వార్డు మెంబర్, కుతుకులూరు	నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి (దొరబాబు) మెంబర్, కుతుకులూరు	పులగం తిరుమలరెడ్డి (సహస్ర రెస్టారెంట్, మండపేట), కుతుకులూరు
కర్రి సూర్యనారాయణరెడ్డి (ఫైరా సూరిబాబు) రామవరం	కర్రి వీరరాఘవరెడ్డి విజయనగరం	సత్తి సోమిరెడ్డి కుతుకులూరు	పులగం వీర్రెడ్డి సచివాలయ కన్వీనర్, కుతుకులూరు	పులగం ప్రభాకరరెడ్డి & సన్ కుతుకులూరు	నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి పెట్రోలుబంకు, గోకవరం
సత్తి శేషారెడ్డి (బైరెడ్డి) పెదపర్తి	సత్తి శివన్నారాయణరెడ్డి (శివ) పెదపర్తి	చింతా తాతారెడ్డి పెదపర్తి	సత్తి విష్ణురెడ్డి & సన్స్ కుతుకులూరు	సత్తి వీర వెంకట సత్యనారాయణరెడ్డి (పెన్‌పవర్) కుతుకులూరు	తాపేశ్వరపు హనుమంతు కుతుకులూరు
పడాల సతీష్‌రెడ్డి రామవరం	నల్లమిల్లి రామారెడ్డి (రాములు) కుతుకులూరు	ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి (D.S.) కుతుకులూరు	పడాల వెంకటరెడ్డి (పెద్దకాపు) కుతుకులూరు	పి.సన్యాసినాయుడు సర్పంచ్, తిమ్మాపురం	పి.భరత్‌కుమార్ కిర్లంపూడి
మల్లిడి శ్రీనివాసరెడ్డి (పిండికొట్టు వాసు) కుతుకులూరు	పులగం శ్రీనివాసరెడ్డి కాలనీ, కుతుకులూరు	పులగం వెంకటరెడ్డి (వాలీబాల్ శ్రీను) కుతుకులూరు	జనిపెల్లి లక్ష్మణ్ రాజమండ్రి	గొలుగూరి వెంకటరెడ్డి గూడెం శ్రీను కుతుకులూరు	చక్కా సతీష్ కుతుకులూరు
వెలగల శ్రీనివాసరెడ్డి (తమ్ముడు శ్రీను) కుతుకులూరు	పోతంశెట్టి నాగభద్రారెడ్డి కుతుకులూరు	సత్తి శ్రీనివాసరెడ్డి (అప్పు) కుతుకులూరు	చింతా ఆదిరెడ్డి రామవరం	తేతల అమ్మిరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	కొవ్వూరి మురళీ వెంకటకృష్ణారెడ్డి బ్రదర్స్ కుతుకులూరు
మేడపాటి శివబాలకృష్ణారెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	సత్తి రమేష్‌రెడ్డి (బ్రదర్స్) కుతుకులూరు	చక్కా వీరన్న కుతుకులూరు	జామి వాసు (లైన్‌మెన్) కుతుకులూరు	తెంటు సురేష్ కుతుకులూరు	కర్రి దివాకర్ రెడ్డి కుతుకులూరు
అవుపాటి భీమరాజు కుతుకులూరు	తేతలి వెంకటరెడ్డి (TVR) కుతుకులూరు	పులగం చంటిరెడ్డి (బ్రదర్స్) కుతుకులూరు	తేతల ఉమాశంకరరెడ్డి కుతుకులూరు	ద్వారంపూడి బుల్లి సత్తిరెడ్డి బ్రదర్స్ పాలమూరు	తేతల శ్రీనివాసరెడ్డి దుర్గారెడ్డి బ్రదర్స్ రాయసూర్
గుడిమెట్ల ప్రసాదరెడ్డి కుతుకులూరు	పడాల ఆదిరెడ్డి (A.D) రాజమండ్రి	సత్తి శ్రీనివాసరెడ్డి నాగిరెడ్డి బ్రదర్స్ రాజానగరం	పడాల సాయి కిరణ్‌రెడ్డి రాఘవపాలెం	నల్లమిల్లి గనిరెడ్డి మునిరెడ్డి బ్రదర్ రామవరం	తాడి నాగిరెడ్డి కాకినాడ
నల్లమిల్లి వెంకటరెడ్డి (వెంకులు) ఊబలంక	బట్టా షణ్ముఖ శ్రీనివాస్ మాజీ సర్పంచ్, అంగర	సత్తి మునిరెడ్డి కుతుకులూరు	నల్లమిల్లి జయరామారెడ్డి & సన్స్ కుతుకులూరు	పడాల ధనశేఖర్‌రెడ్డి Lopps Goli Soda, కుతుకులూరు	కొవ్వూరి వీర్రెడ్డి బాహుబలి, రామవరం
కర్రి వీర్రాఘవరెడ్డి విజయనగరం	తేతలి ఆదిరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	కొవ్వూరి ఈశ్వరరెడ్డి మహేంద్రవాడ	కర్రి దుర్గారెడ్డి వీర్రాఘవరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	తేతల కనికిరెడ్డి & సన్ కుతుకులూరు	గొలుగూరి సురేంద్రరెడ్డి బ్రదర్స్ కుతుకులూరు
కర్రి వెంకటరెడ్డి కుతుకులూరు	సత్తి బులిస్వామిరెడ్డి కుతుకులూరు	కర్రి పీటర్ వరప్రసాదరెడ్డి కుతుకులూరు	కర్రి రామసాయిరెడ్డి కుతుకులూరు	చక్కా శివ కుతుకులూరు	పడాల గౌతమ్‌రెడ్డి కుతుకులూరు
పులగం ముఖేష్‌రెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	సత్తి వెంకటరెడ్డి రామవరం (మండపేట)	సత్తి శ్రీనివాసరెడ్డి కుతుకులూరు	సిరిపిశెట్టి శ్రీరామ్ కుతుకులూరు	సబ్బెళ్ళ సురేష్‌రెడ్డి కుతుకులూరు	సత్తి పనసారెడ్డి కుతుకులూరు
తల్లాడ సుబ్రహ్మణ్యం వాలంటీర్	కొవ్వూరి సందీప్‌రెడ్డి బ్రదర్స్ కుతుకులూరు	జుత్తిక గణేష్ కుతుకులూరు	సత్తి వెంకటరెడ్డి కుతుకులూరు	సుంకర పోలేశ్వరరావు (పోలీస్) రాజమండ్రి	గ్యాంగ్ స్టార్ బ్రదర్స్ పెదపర్తి